# నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 10-6-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 249 | పేజీలు:6 | వెల: రూ.1/-


## జులై 18న రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్.. 21న ఫలితాలు

న్యూఢిల్లీ, జూన్ 9:రాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ సందర్భంగా సీఈసీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. జులై 18న రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ నిర్వహించి, అదే నెల 21న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలు వెల్లడిస్తామన్నారు. ఈ ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను జూన్ 15న విడుదల చేస్తామని తెలిపారు. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ జూన్ 29 అని చెప్పారు. 30 నామినేషన్లను పరిశీలించనున్నారు. ఉపసంహరణ గడువుకు చివరి తేదీ జులై 2.

ప్రస్తుత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పదవీకాలం వచ్చే నెల జులై 24తో ముగియనుంది. 2017, జులై 25న రాష్ట్రపతిగా రామ్‌నాథ్ కోవింద్ ఎన్నికయ్యారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాష్ట్రపతిగా ఎన్నికైన తొలి వ్యక్తి రామ్‌నాథ్ కోవిందే.

## జర్నలిస్టుల అక్రిడేషన్ దరఖాస్తుల గడువు మరోసారి పొడిగింపు

హైదరాబాద్, జూన్ 9:రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ దరఖాస్తుల గడువును మరోసారి పొడిగించారు. దరఖాస్తుల సమర్పణ విషయంలో ఆన్‌లైన్‌లో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మరో 10 రోజుల పాటు గడువు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ రాజమౌళి ప్రకటించారు.

స్టేట్ లెవల్ అక్రిడేషన్ దరఖాస్తులకు జూన్ 15 వరకు, జిల్లా స్థాయి అక్రిడేషన్ దరఖాస్తులకు జూన్ 20వ తేదీ వరకు గడువు పొడిగించారు. ఆయా మీడియా సంస్థలు ప్రతిపాదించిన జర్నలిస్టులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. దాంతో పాటు సంస్థ ప్రతిపాదించిన జాబితాను కూడా సమర్పించాలన్నారు.

## జూబ్లీహిల్స్ అత్యాచారం కేసు.. పోలీసుల నిర్ణయాన్ని స్వాగతించిన కేటీఆర్

హైదరాబాద్, జూన్ 9:జూబ్లీహిల్స్‌లో బాలికపై అత్యాచార ఘటనపై హైదరాబాద్ పోలీసులు తీసుకున్న సంచలన నిర్ణయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్వాగతించారు. ఈ విషయంలో పోలీసులకు పూర్తిగా మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. అత్యాచారం కేసులో మైనర్లను మేజర్లుగానే శిక్షించాలని కేటీఆర్ పేర్కొన్నారు. ఓ మైనర్.. మేజర్‌లా క్రూరమైన అత్యాచారానికి పాల్పడితే.. అతన్ని మేజర్‌గానే పరిగణించి శిక్షించాలి. అతన్ని జువైనల్‌గా చూడొద్దని కేటీఆర్ పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్‌లో బాలికపై అత్యాచారం కేసులో పోలీసులు సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ అత్యాచారం కేసు నిందితులను విచారణ సమయంలో మేజర్లుగా పరిగణించాలని జువైనల్ జస్టిస్ బోర్డును హైదరాబాద్ పోలీసులు కోరారు. ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన తర్వాత విచారణ జరిగే సమయంలో ఐదుగురిని మేజర్లుగా పరిగణించాలని జువైనల్ జస్టిస్ బోర్డుకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పోలీసుల వినతిపై జువైనల్ జస్టిస్ బోర్డు తుది నిర్ణయం తీసుకోనుంది. మైనర్ల మానసిక స్థితి, నేరం చేయడానికి వారికి ఉన్న సామర్థ్యం అన్నింటిని పరిగణలోకి తీసుకొని జువైనల్ జస్టిస్ బోర్డు నిర్ణయం వెల్లడించనుంది. మైనర్లకు 21 ఏళ్లు దాటిన తర్వాత వారిని జువైనల్ హోం నుంచి సాధారణ జైలుకు తరలించనున్నారు. మరోవైపు ఈ కేసులో ప్రధాన నిందితుడు సాదుద్దీన్ మాలిక్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకుని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 4 రోజుల పాటు నిందితుని పోలీసులు విచారించనున్నారు. కాగా? ఇదే ఘటనకు సంబంధించి జువైనల్ హోంలో ఉన్న మరో ఐదుగురు మైనర్లను కూడా విచారిస్తామని, కోర్టు అనుమతికోసం ఎదురు చూస్తున్నామని ఏసీపీ తెలిపారు.

## పెరుగుతున్న మంకీపాక్స్ ముప్పు.. వెయ్యిపైగా కేసులు రికార్డు..!

జెనివా, జూన్ 9:రోజులు గడిచిన కొద్దీ మంకీపాక్స్ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 29 దేశాలకు వైరస్ పాకిందని, వెయ్యికిపైగా కేసులు నమోదయ్యాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రెయేసస్ పేర్కొన్నారు. వైరస్ వ్యాప్తిని నియంత్రించేందుకు, కాంటాక్టులను గుర్తించాలని ఆయా దేశాలకు టెడ్రోస్ సూచించారు. కొన్ని దేశాల్లో కమ్యూనిటీ ట్రాన్స్‌మిషన్ కేసులు రికార్డవుతున్నట్లుగా నివేదికలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు మంకీపాక్స్ నుంచి తమను తాము రక్షించుకునేందుకు సమర్థవంతమైన మార్గాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ సూచించారు. వైరస్ సోకిన వ్యక్తితో కలిసి ఇంట్లో ఉంటే.. వారితో సన్నిహితంగా ఉండొద్దన్నారు. మంకీపాక్స్‌కు యాంటీవైరల్, వాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, కానీ పరిమిత సరఫరాలో ఉన్నాయన్నారు. మంకీపాక్స్‌కు వ్యతిరేకంగా టీకాలు వేసే దేశాల్లో ఆరోగ్య కార్యకర్తలు, ప్రయోగశాల సిబ్బంది అధిక ముప్పు ఉన్న వారికి టీకాలు వేసేందుకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ముఖ్యంగా పిల్లలు, గర్భిణులు, ఇతర ఆరోగ్య పరిస్థితుల్లో బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న వ్యక్తులతో సహా బలహీన రోగనిరోధక శక్తి ఉన్న వారికి వేయనున్నారు. మంకీ పాక్స్ సోకితే.. ఆరు నుంచి 13 రోజులు.. కొందరిలో 21 రోజుల వరకు లక్షణాలు కనిపించవని నిపుణులు పేర్కొన్నారు. వైరస్ సోకితే జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, వెన్నునొప్పి, అలసట, శోషరస గ్రంథులు వాపు, చర్మంపై దద్దుర్లు ఏర్పడుతాయని పేర్కొంది.

## దైవ దర్శనానికి వెళ్లి వస్తూ.. రోడ్డు ప్రమాదంలో నలుగురు మృత్యువాత

న్యూఢిల్లీ, జూన్ 9: దైవ దర్శనానికి వెళ్లి వస్తూ ఓ కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందగా, ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను గురుగ్రామ్‌లోని బుధేడాలోని ఎస్‌జీటీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన కుండ్లీ – మనేసర్ – పల్వాల్ ఎక్స్‌ప్రెస్ హైవేపై జరిగింది. మృతుల్లో ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన వారు కాగా.. మరొకరు బంధువు. వీరంతా వైష్ణోదేవి దర్శనం చేసుకొని తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదం చోటు చేసుకున్నది. బాద్షా పోలీస్ పోస్టు పరిధిలోని కేఎంపీలో గురువారం ఘటన చోటు చేసుకున్నది.

రోడ్డుపై ఓ వాహనాన్ని పార్క్‌చేయగా.. వెనుక నుంచి వచ్చిన ఎస్‌యూవీ ఢీకొట్టింది. రేవారి జిల్లాకు చెందిన ముగ్గురితో పాటు రాజస్థాన్‌కు చెందిన ఒకరు మృతి చెందారు. మృతుల్లో తల్లి, కొడుకు, కోడలు, అత్తలు ఉన్నారు. ప్రమాదంలో ఇద్దరు గాయపడగా.. వారిని ఎస్‌జీటీ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతున్నారు. మృతులు జమ్మూలోని శ్రీమాతా వైష్ణోదేవిని దర్శించుకొని రెండు వేర్వేరు కార్లలో తిరిగి వస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



కం॥ పక్షుల అడవుల తెవనముల
ముఖ్యాండయు, గుడి మతుల యులు విడదను నాసుచున్
వి ఖ్యాతము నెందు కొనెను
ప్రఖ్యాతుడు "బేతవోలు రామబ్రహ్మం" !!



(జూన్ 10 సాహితీవేత్త బేతవోలు రామబ్రహ్మం జననం..)

–రాధశ్రీ
సెల్: 9494481210

## రైతుల పట్ల బీజేపీ మొసలి కన్నీరు ఆపాలి : మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 9: తెలంగాణ రైతుల పట్ల బీజేపీ మొసలి కన్నీరు ఆపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. రైతుబంధుపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బండి సంజయ్ రాసిన లేఖపై మంత్రి నిరంజన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. సంజయ్ లేఖ నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. వడ్లు కొనిపించే బాధ్యత తనదేనన్న సంజయ్.. ధాన్యం కొనుగోలు సమయానికి ముఖం చాటేశారని ధ్వజమెత్తారు. సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో యాసంగి వడ్లు కొనుగోలు చేశారని తెలిపారు. రైతుబంధుకు, పీఎం కిసాన్ సమ్మాన్ నిధికి చాలా తేడా ఉందన్నారు. రూ. 7,500 కోట్లకు, రూ. 580 కోట్లకు తేడా తెలుసుకోవాలని మంత్రి చురకలంటించారు. తమ ప్రభుత్వం ఏటా రైతుబీమాకు చేస్తున్న ఖర్చు రూ. 1,500 కోట్లు అని తెలిపారు. రైతుబంధు గురించి మాట్లాడే అర్హత బండి సంజయ్‌కు లేదని మంత్రి నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు.

## 'బయోటెక్ స్టార్ట్-అప్ ఎక్స్ పో - 2022' ను ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 9:బయోటెక్ స్టార్ట్–అప్ ఎక్స్ పో–2022 ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న న్యూ ఢిల్లీ లోని ప్రగతి మైదాన్ లో ప్రారంభించారు. బయోటెక్ ఉత్పత్తుల కు చెందిన ఇ– పోర్టల్ ను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్న వారిలో కేంద్ర మంత్రులు శ్రీయుతులు పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, డాక్టర్ జితేంద్ర సింహ్, బయోటెక్ రంగం తో సంబంధం కలిగిన వర్గాలు, నిపుణులు, ఎస్ఎమ్ఇ లు మరియు ఇన్వెస్టర్ లు తదితరులు ఉన్నారు.

ఈ సందర్భం లో ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, భారతదేశం లో బయో–ఇకానమి గడచిన 8 సంవత్సరాల లో 8 రెట్లు వృద్ధి చెందిందన్నారు. "మనం 10 బిలియన్ డాలర్ నుంచి 80 బిలియన్ డాలర్ కు చేరుకొన్నాం. బయోటెక్ సంబంధి గ్లోబల్ ఇకోసిస్టమ్ లో అగ్రగామి దేశాల జాబితా లో స్థానాన్ని సంపాదించుకోవడానికి భారతదేశం ఎంతో దూరంలో ఏమీ లేదు" అని ఆయన అన్నారు. దేశం లో ఈ రంగం యొక్క అభివృద్ధి లో బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రిసర్చ్ అసిస్ టెన్స్ కౌన్సిల్ (బిఐఆర్ఎసి) తోడ్పాటు ఉందని కూడా ప్రధాన మంత్రి అన్నారు. దేశం ప్రస్తుతం 'అమృత్ కాలం' లో కొత్త ప్రతిజ్ఞల ను స్వీకరిస్తున్న వేళ లో దేశాభివృద్ధి లో బయోటెక్ పరిశ్రమ భూమిక చాలా ముఖ్యమైంది అని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రపంచ రంగ స్థలం మీద భారతదేశం యొక్క వృత్తి నిపుణుల కు పేరు ప్రతిష్ఠ లు అంతకంతకు వృద్ధి చెందుతుండటాన్ని గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, "ప్రపంచం లో మన ఐటి వృత్తి నిపుణుల యొక్క నైపుణ్యం మరియు నూతన ఆవిష్కరణ ల పట్ల విశ్వాసం అనేది కొత్త శిఖరాల కు చేరుకొంది. ఇదే విధమైన విశ్వాసం మరియు పేరు ప్రతిష్ఠ లు ఈ దశాబ్దం లో భారతదేశం లోని బయోటెక్ రంగాని కి మరియు భారతదేశం లోని బయో ప్రొఫెశనల్స్ కు దక్కడాన్ని మనం గమనిస్తున్నాం." అని పేర్కొన్నారు.

బయోటెక్ రంగం లో భారతదేశాన్ని అవకాశాల గడ్డ గా ఎందుకు భావిస్తున్నారో అనేదానికి అయిదు పెద్ద కారణాలు ఉన్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. ఒకటో కారణం – వైవిధ్యం తో కూడిన శీతోష్ణస్థితి మండలాలు మరియు జనాభా; రెండో కారణం – భారతదేశం లోని ప్రతిభాశీల మానవ వనరులు; మూడో కారణం – భారతదేశం లో 'వ్యాపార నిర్వహణ సౌలభ్యం' ను పెంచేందుకు అదే పని గా జరుగుతున్న ప్రయాస లు; నాలుగో కారణం – భారతదేశం లో బయో ఉత్పత్తుల కు గిరాకీ నిరంతరం గా పెరుగుతూ ఉండటం; అయిదో కారణం ఏమిటి అంటే అది భారతదేశ బయోటెక్ రంగం మరియు ఆ రంగం సాధించినటువంటి సాఫల్యాలే అని ఆయన వివరించారు.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ యొక్క శక్తి ని మరియు సత్తా ను మెరుగు పరచడం కోసం ప్రభుత్వం అలుపెరుగక కృషి చేసింది అని ప్రధాన మంత్రి అన్నారు. 'మొత్తం ప్రభుత్వ వైఖరి' కి ప్రాధాన్యాన్ని కట్టబెట్టడం జరుగుతోంది అని ఆయన స్పష్టం చేశారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' మంత్రం భారతదేశం లో విభిన్న రంగాల కు వర్తిస్తుంది అని ఆయన అన్నారు. ఏవో కొన్ని రంగాల పై శ్రద్ధ వహించి, ఇతర రంగాల ను వాటి మానాని కి వాటిని వదిలి వేసిన స్థితి లో మార్పున కు ఇది దారి తీసింది. ప్రస్తుతం, దేశాభివృద్ధి కి ప్రతి రంగం ఉత్తేజాన్ని అందిస్తోంది అని ఆయన చెప్పారు. ఈ కారణం గానే ప్రతి ఒక్క రంగం యొక్క 'అండదండ లు', మరి అదే విధం గా ప్రతి ఒక్క రంగం యొక్క 'అభివృద్ధి' తక్షణావసరం గా ఉన్నాయని కూడా ఆయన అన్నారు. ఆలోచనల లో మరియు వైఖరి లో చోటు చేసుకొన్న ఈ పరివర్తన ఫలితాల ను ప్రసాదిస్తోంది అని ఆయన అన్నారు. ఇటీవలి కొన్నేళ్లలో మరిన్ని రంగాల పైన దృష్టి ని కేంద్రీకరిస్తూ వస్తున్న సంగతి ని ఆయన సోదాహరణం గా వివరించారు.

బయోటెక్ రంగం లో సైతం, ఇదివరకు ఎరుగనటువంటి చర్యల ను తీసుకోవడం జరుగుతోంది. ఈ విషయం స్టార్ట్–అప్ ఇకోసిస్టమ్ లో స్పష్టం గా ఆవిష్కారం అవుతోంది అని ప్రధాన మంత్రి అన్నారు. "గత ఎనిమిదేళ్ళ లో మన దేశం లో స్టార్ట్–అప్స్ సంఖ్య కొన్ని వందల నుంచి ప్రస్తుతం 70,000 కు చేరుకొంది. ఈ 70,000 స్టార్ట్–అప్స్ దాదాపు గా 60 వేరు వేరు పరిశ్రమల లో ఏర్పాటయ్యాయి. మళ్ళీ వీటిలో కూడాను 5,000 కు పైగా స్టార్ట్–అప్స్ బయోటెక్ రంగం తో అనుబంధాన్ని కలిగివున్నాయి. బయో టెక్నాలజీ రంగం లో ప్రతి 14వ స్టార్ట్–అప్ తో పాటు గా ఆ కోవ కు చెందని 1100కు పైగా బయోటెక్ స్టార్ట్–అప్స్ ఒక్క క్రిందటి సంవత్సరం లోనే ఉనికి లోకి వచ్చాయి" అని ప్రధాన మంత్రి తెలియ జేశారు. ప్రతిభావంతుల దృష్టి ఈ రంగం వైపున కు మళ్ళడం గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, బయోటెక్ రంగం లో పెట్టుబడి పెట్టేవారి సంఖ్య 9 రెట్ల మేరకు పెరిగింది; అలాగే బయోటెక్ ఇంక్యూబేటర్ స్ మరియు అటువంటి వాటికి ఆర్థిక సహాయం 7 రెట్ల మేరకు వృద్ధి చెందింది. బయోటెక్ ఇంక్యూబేటర్ స్ 2014వ సంవత్సరం లో ఆరు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 75 కు చేరుకొన్నాయి. బయోటెక్ ఉత్పత్తులు 10 నుంచి ఇవాళ 700 కు పైచిలుకు స్థాయి కి చేరాయి" అని ఆయన వెల్లడించారు.

ప్రభుత్వం కేంద్ర స్థానం లో ఉండే ధోరణి ని అధిగమించడం కోసం కొత్త గా ఇనేబ్లింగ్ ఇంటర్ ఫేసెన్ ను సమకూర్చేటటువంటి ఒక సంస్కృతి ని ప్రోత్సహించడం జరుగుతోంది అని ప్రధాన మంత్రి అన్నారు. బిఐఆర్ఎసి వంటి ప్లాట్ ఫార్మ్ లను బలపరచడం జరుగుతోంది. మరి అనేక ఇతర రంగాలు కూడా ఇదే సరళి ని అనుసరిస్తున్నాయి అని ఆయన అన్నారు. స్టార్ట్–అప్స్ కోసం ఉద్దేశించి స్టార్ట్–అప్ ఇండియా ను తీసుకు రావడాన్ని ఒక ఉదాహరణ గా ఆయన ప్రస్తావించారు. అంతరిక్ష రంగం కోసం ఉద్దేశించినటువంటి ఇన్ స్పేస్ (ఎఔ–ాఖంఅవ), రక్షణ రంగం లో స్టార్ట్–అప్స్ కోసం ఐడెక్స్ (తిఆఇచీ), సెమి కండక్టర్స్ కోసం ఇండియా సెమి కండక్టర్ మిశన్, యువత లో నూతన ఆవిష్కరణ లను ప్రోత్సహించడం కోసం స్మార్ట్ ఇండియా హ్యాకథన్ లు, మరి అదే విధం గా ఈ బయోటెక్ స్టార్ట్–అప్ ఎక్స్ పో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. "సబ్ కా ప్రయాస్ భావన ను రేకెత్తిస్తూ ప్రభుత్వం కొత్త సంస్థల ను ఏర్పాటు చేయడం ద్వారా పరిశ్రమ లోని అత్యుత్తమమైన మస్తిష్కాల ను ఒకే వేదిక మీద కు తీసుకు వస్తోంది అని ఆయన చెప్పారు. ఇది దేశాని కి ఒనగూరిన మరొక ప్రధానమైన ప్రయోజనం. దేశం పరిశోధన రంగం నుంచి మరియు విద్య బోధన రంగం నుంచి సరికొత్త ఆవిష్కారాల ను అందుకొంటుంది. పరిశ్రమ సిసలైన ప్రపంచ దృష్టి కోణం పరం గా తన వంతు సాయాన్నందిస్తుంది. ఇక అవసరమైన విధాన సంబంధి చర్యల ను మరియు మౌలిక సదుపాయాల ను ప్రభుత్వం కల్పిస్తుంది" అని ప్రధాన మంత్రి తెలిపారు.

"అత్యధిక డిమాండు చోదక శక్తి గా ముందడుగు వేస్తున్నటువంటి రంగాల లో ఒక రంగం గా బయోటెక్ రంగం ఉంది. భారతదేశం లో కొన్ని సంవత్సరాలు గా జీవన సౌలభ్యాన్ని గురించి సాగిన ప్రచారాలు బయోటెక్ రంగాని కి కొత్త అవకాశాల ను ప్రసాదించాయి." అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. ఆరోగ్యం, వ్యవసాయం, శక్తి, ప్రాకృతిక వ్యవసాయం, బయో ఫోర్టిఫైడ్ సీడ్స్ వంటి పరిణామాలు ఈ రంగాని కి కొత్త బాటల ను పరుస్తున్నాయి అని ఆయన చెప్తూ, తన ప్రసంగాన్ని ముగించారు.

## పల్లెప్రగతితో గ్రామాల్లో సమూల మార్పు : సందీప్‌కుమార్ సుల్తానియా

హైదరాబాద్, జూన్ 9: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాల్లో సమూల మార్పులు వచ్చాయని పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని గట్టుభూత్కూర్‌లో కలెక్టర్ ఆర్వీ కర్ణన్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి గురువారం పల్లెప్రగతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గట్టు గ్రామంలోని నర్సరీ, ఆధునిక వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్డు, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. కొత్తపల్లి మండలం ఎలగందులలో బృహత్ పల్లెప్రకృతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ పల్లెప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయకముందు రాష్ట్రంలో ఉన్న 8 వేల గ్రామ పంచాయతీలుంటే 3 వేల మంది పంచాయతీ కార్యదర్శులు ఉండేవారని, రెండు మూడు గ్రామాలకు కలిపి ఒక్క పంచాయతీ కార్యదర్శి పని చేసేవాడని గుర్తు చేశారు.



చిన్న గ్రామాలతో అభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలో కొత్తగా 4 వేల గ్రామాలను ఏర్పాటు చేయడంతో పాటు 9 వేల పంచాయతీ కార్యదర్శుల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి నెల గ్రామ పంచాయతీల ఖాతాల్లో రూ. 250 కోట్లను ప్రభుత్వం జమ చేస్తోందన్నారు. పల్లెప్రగతితో గట్టుభూత్కూర్ గ్రామాన్ని ఆదర్శంగా నిలుపుతున్న సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డిని ఆయన అభినందించారు.

## సాయిబాబా మందిర 15 వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఖమ్మం నగర మేయర్ - ఖమ్మం సుడా చైర్మన్





ఖమ్మం, జూన్ 9: (నేటినిజం ప్రతినిధి):ఈ రోజు ఖమ్మం నగరంలోని 56 వ డివిజన్ విజయ నగర్ కాలనీ, బైపాస్ రోడ్, ఖానాపురం హవేలి నందు శ్రీ షిరిడి సాయిబాబా మందిర 15 వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ షిరిడి సాయి బాబా మందిర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర మేయర్ నీరజ, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

– అనంతరం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

– షిరిడి సాయి బాబా మందిర కమిటీ సభ్యులు ముఖ్య అతిథులకు శాలువా కప్పి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో లో 56 వ డివిజన్ కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్, మాజీ కార్పొరేటర్ మచ్చ నరేందర్, రాము డివిజన్ ముఖ్య నాయకులు, మరియు శ్రీ షిరిడి సాయి బాబా మందిర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీపై ప్రధాని మోదీకి మంత్రి కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్, జూన్ 9: దేశంలోని యువత ఉద్యోగ ? ఉపాధి అవకాశాల భర్తీపై ప్రధాని నరేంద్ర మోదీకి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న 16 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న 16 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న మోదీ.. తన హామీని నిలబెట్టుకోలేకపోయారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఇప్పటికే లక్షా 32 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని గుర్తు చేశారు. మరో లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ప్రైవేటు రంగంలో 16 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించామన్నారు. కానీ కేంద్రం ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకపోగా, ఉన్న ఉపాధి ఉద్యోగ అవకాశాలపై దెబ్బ కొడుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా శాశ్వతంగా లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. దేశ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రధానమంత్రి విఫలమయ్యారని ధ్వజమెత్తారు. తెలంగాణ యువతకు ఉద్యోగాలు కల్పించే ఐటిఐఆర్ ప్రాజెక్టు రద్దు ద్వారా పెద్ద దెబ్బ కొట్టారని ఆగ్రహం వెలిబుచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం యువతతో కలిసి టీఆర్ఎస్ ఆందోళన చేపడుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## బోయింగ్ ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ సమావేశం



హైదరాబాద్, జూన్ 9: ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ బిజీగా గడుపుతున్నారు. ఇవాళ ఢిల్లీలో బోయింగ్ సంస్థ చీఫ్ స్ట్రాటజీ అధికారి మార్క్ అలెన్, బోయింగ్ ఇండియా అధ్యక్షులు సలీల్ గుప్తాతో కేటీఆర్ సమావేశమై రాష్ట్రంలో బోయింగ్ సంస్థ ఉత్పత్తులతో పాటు భవిష్యత్తులో ఇక్కడ వ్యాపారాభివృద్ధికి ఉన్న అవకాశాల గురించి చర్చించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ ట్వీట్ చేశారు. 2015లో మార్క్‌తో తాను అమెరికాలో మొదటిసారి కలిసినట్లు, అప్పటినుంచి వివిధ సందర్భాల్లో ఆయనతో సమావేశమైనట్లు ఈ సందర్భంగా కేటీఆర్ వెల్లడించారు. హైదరాబాద్‌లో బోయింగ్ తయారీ యూనిట్ ఏర్పాటులో మార్క్ ఎంతగానో సహాయపడినట్లు కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.


### ఆహ్వానం

కిన్నెర ఆర్ట్ థియేటర్స్
శ్రీ త్యాగరాయగానసభ- ద్వానా సాహితీ కుటీరం





సాహిత్య సవ్యసాచి, విమర్శనకళాప్రవీణ
డా॥ ద్వానా శాస్త్రి 75వ జయంతి సందర్భంగా

ప్రముఖ రచయిత్రి
డా॥ సి. భవానీదేవి గారికి
ద్వాదశి లక్ష్మి ప్రసన్న స్మారక పురస్కారం

నేటి నిజం సంపాదకులు
శ్రీ బైస దేవదాసు గారికి
ద్వానా శాస్త్రి స్మారక పురస్కారం బహూకరణ





బుధవారం 15, జూన్ 2022 సా॥ 6 గంటలకు
కళా సుబ్బారావు కళావేదిక, శ్రీ త్యాగరాయగానసభ,
చిక్కడపల్లి, హైదరాబాద్

ముఖ్యఅతిథి :
డా॥ కె.వి. రమణ, ఐఎఎస్ (రి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు

సభాధ్యక్షులు :
డా॥ వోలేటి పార్వతీశం
ప్రముఖ సాహితీ వేత్త

విశిష్ట అతిథి :
శ్రీ కళా జనార్ధనమూర్తి
అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ

ఆత్మీయ అతిథి :
శ్రీ ద్వాదశి శశికాంత్ (ద్వానా శాస్త్రి కుమారుడు)

డా॥ ఆర్. ప్రభాకరరావు, I.P.S. (Retd.) — అధ్యక్షులు, కిన్నెర
మద్దాళి రఘురామ్ — కార్యదర్శి, కిన్నెర
కళాశారద — కార్యదర్శి, శ్రీ త్యాగరాయగానసభ

# పది ఇన్-ఆర్బిట్ కమ్యూనికేషన్ శాటిలైట్స్ను భారత ప్రభుత్వం నుంచి మెసర్స్ న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్

న్యూఢిల్లీ, జూన్ 9:పది ఇన్- ఆర్బిట్ కమ్యూనికేషన్ శాటిలైట్స్ ను భారత ప్రభుత్వం (జిఒఐ) నుంచి అంతరిక్ష విభాగం యొక్క పరిపాలన సంబంధి నియంత్రణ లో ఉన్న భారత ప్రభుత్వ పూర్తి యాజమాన్యం లోని సార్వజనిక రంగ వాణిజ్య సంస్థ అయిన మెసర్స్ న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) కు బదలాయించేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

ఎన్ఎస్ఐఎల్ యొక్క అధీకృత వాటా మూలధనాన్ని 1000 కోట్ల రూపాయల నుంచి 7500 కోట్ల రూపాయల కు పెంచడాని కి కూడా కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

ఈ ఆస్తుల ను ఎన్ఎస్ఐఎల్ కు బదిలీ చేయడం ద్వారా మూలధనం అధిక స్థాయి లో అవసరపడే ప్రాజెక్టులు/కార్యక్రమాల ను సాకారం చేసేందుకు కంపెనీ కి అపేక్షిత ఆర్థిక స్వతంత్ర ప్రతిపత్తి ని సమకూర్చడం తో పాటు ఆర్థిక వ్యవస్థ లోని ఇతర రంగాల కు సాంకేతిక సమర్థన ను మరియు భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాల ను కల్పించడాని కి వీలు పడుతుంది.

తాజా ఆమోదం అంతరిక్ష రంగం లో దేశీయం గా ఆర్థిక కార్యకలాపాల ను పెంపొందింప చేసి, ప్రపంచ అంతరిక్ష బజారు లో భారతదేశం యొక్క వాటా ను అధికం చేయగలదన్న అంచనా ఉంది.

అంతరిక్ష రంగం లోని సంస్కరణ లు ఎన్ఎస్ఐఎల్ కు సమగ్ర వాణిజ్య సంబంధి అంతరిక్ష కార్యకలాపాల ను మొదలుపెట్టడం తో పాటు ఒక పూర్తి స్థాయి శాటిలైట్ ఆపరేటర్ గా పని చేసే అధికారాలను దఖలుపరచాయి. సింగిల్ విండో ఆపరేటర్ వలె పని చేస్తున్న ఎన్ఎస్ఐఎల్ అంతరిక్ష రంగం లో వ్యాపార సౌలభ్యాని కి కూడాను తోడ్పడుతుంది.

ఎన్ఎస్ఐఎల్ బోర్డు కు ఇక మార్కెట్ స్థితిగతుల కు అనుగుణం గా మరియు శాటిలైట్ కమ్యూనికేషన్ సెక్టరు లో చోటు చేసుకొనే ప్రపంచ వ్యాప్త ధోరణుల కు అనుగుణం గా ట్రాన్స్ పాండర్స్ ధర ను నిర్ధారించే అధికారం ప్రాప్తిస్తుంది. ఎన్ఎస్ఐఎల్ కు తన సంస్థ యొక్క అంతర్గ విధానాలు మరియు మార్గదర్శక సూత్రాల కు అనుగుణం గా కెపాసిటీ ని కేటాయించడం తో పాటు గా కెపాసిటీ ని ఇవ్వజూపేందుకు కూడా అధికారం లభించింది.

# రామవరంలో క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి

జనగామ, జూన్ 9: 5వ విడత పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని కొడకండ్ల మండలం రామవరం గ్రామంలో నిర్వహించిన పల్లె ప్రగతి కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు.

గ్రామంలో వాడవాడలా పర్యటించి పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. గ్రామ సభలో అంశాల వారీగా గ్రామ పరిస్థితులను సమీక్షించారు.

గ్రామంలో ట్రాక్టర్ ఎన్ని గంటలకు వస్తున్నది సమయానికి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతున్నదా డంపింగ్ యార్డు వినియోగిస్తున్నారా చెత్త ను ఎరువుగా తయారు చేస్తున్నారా ట్రాక్టర్, చెత్త ద్వారా ఎంత ఆదాయం వస్తున్నది వంటి వివరాలను మంత్రి ఎర్రెబల్లి అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, అడిషనల్ కలెక్టర్లు హమీద్, భాస్కర్ రావు సర్పంచ్ మందుల శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ ఈవో

తిరుమల, జూన్ 9: టీటీడీ ఈవో ధర్మారెడ్డితో రేపు(శుక్రవారం ) డయల్ యువర్ ఈవో కార్యక్రమం ఉంటుందని టీటీడీ అధికారులు తెలిపారు.

తిరుమల అన్నమయ్య భవనంలో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని వివరించారు.

ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి చానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను ఈవో కు ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలియజేయాలనిచ ఇందుకు భక్తులు నంబరు 0877-2263261కు కాల్ చేయాలని సూచించారు.

కాగా నిన్న తిరుమలలోని శ్రీవారిని 75,345 మంది భక్తులు దర్శించుకోగా 36,091 మంది తలనీలాలు సమర్పించుకున్నారని వివరించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ. 4.52 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.

26 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారని వీరికి 9 గంటల్లో దర్శనం కలుగనుందని వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో
40వ కార్యక్రమం




ఆర్.సి.కృష్ణస్వామిరాజు
కిష్టడి కతలు
గ్రంథావిష్కరణ సభ

సభాధ్యక్షులు: శ్రీ సోమేపల్లి వెంకట సుబ్బయ్య
అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం

పుస్తక ఆవిష్కర్త: శ్రీ కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ గారు
ప్రముఖ రచయిత

గౌరవ అతిథి: శ్రీ శ్రీకంఠస్ఫూర్తి గారు
ప్రముఖ కథారచయిత

గ్రంథ సమీక్షకులు: శ్రీమతి వైష్ణవిశ్రీ గారు
ప్రముఖ రచయిత్రి

రచయిత స్పందన: శ్రీ ఆర్.సి. కృష్ణస్వామిరాజు గారు

తేది: 19 జూన్ 2022 ఆదివారం ఉదయం 10.30 గంటలకు
వేదిక: ప్రెస్క్లబ్ (పైన), గాంధీనగర్, దుర్గాకళామందిరం ఎదురు, విజయవాడ

అందరికీ ఇదే మా ఆహ్వానం

కోపూరి పుష్పాదేవి - కార్యవర్గసభ్యులు
బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి - కోశాధికారి
చలపాక ప్రకాష్ - ప్రధాన కార్యదర్శి

# పరిశ్రమలు మరియు అధునాతనసాంకేతికతల రంగంలో సహకారం అనే విషయంలో భారతదేశానికి మరియు యునైటెడ్ అరబ్ఎమిరేట్స్ ఒప్పంద పత్రం

న్యూఢిల్లీ, జూన్ 9:పరిశ్రమలు మరియు అధునాతన సాంకేతికత ల రంగం లో సహకారం అనే విషయం లో భారతదేశానికి మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) కి మధ్య అవగాహన పూర్వక ఒప్పంద పత్రం పై సంతకాలు చేసే ప్రతిపాదన కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న ఈ రోజు న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. భారతదేశం, యుఎఇ ల మధ్య వృద్ధి చెందుతున్న ఆర్థిక సంబంధాలు మరియు వాణిజ్య సంబంధాలు ఇరు దేశాల మధ్య గాఢతరం అవుతున్న ద్వైపాక్షిక సంబంధం లో స్థిరత్వానికి మరియు శరవేగం గా వివిధీకరణ కు లోను కావడానికి తోడ్పడుతున్నాయి. భారతదేశం, యుఎఇ ల మధ్య ద్వైపాక్షిక వ్యాపారం విలువ ను ప్రతి ఒక్క సంవత్సరానికి 180 మిలియన్ యుఎస్ డాలర్ (1373 కోట్ల రూపాయలు) గా 1970వ దశకం లో లెక్కగట్టడం జరిగింది. అది 60 బిలియన్ యుఎస్ డాలర్ (4.57 లక్షల కోట్ల రూపాయల) కు పెరిగింది. దీనితో యుఎఇ 2019-20 సంవత్సరం లో భారతదేశం యొక్క మూడో అతి పెద్ద వ్యాపార భాగస్వామి గా మారింది. చైనా ఒకటో స్థానం లో, యుఎస్ రెండో స్థానం లో నిలచాయి. పైపెచ్చు, యుఎఇ 2019-2020 సంవత్సరానికి గాను 29 బిలియన్ యుఎస్ డాలర్ (2.21 లక్షల కోట్ల రూపాయల) ఎగుమతుల విలువ తో యుఎస్ తరువాత భారతదేశం యొక్క రెండో అతి పెద్ద ఎగుమతిదారు గా ఉన్నది. యుఎఇ 18 బిలియన్ యుఎస్ డాలర్ (1.37 లక్షల కోట్ల రూపాయల) విలువైన అంచనా పెట్టుబడుల తో భారతదేశం లో ఎనిమిదో అతి పెద్ద ఇన్వెస్టర్ గా ఉంది. యుఎఇ లో భారతదేశం పెట్టుబడులు దాదాపు గా 85 బిలియన్ డాలర్ (6.48 లక్షల కోట్ల రూపాయల) మేరకు ఉంటాయని ఒక అంచనా. భారతదేశం మరియు యుఎఇ ఒక ద్వైపాక్షిక "సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సిఇపిఎ) పై 2022 ఫిబ్రవరి 18వ తేదీ నాడు సంతకాలు చేశాయి. ఈ ఒప్పందానికి భారతదేశం మరియు యుఎఇ ల మధ్య వ్యాపారాన్ని 60 బిలియన్ యుఎస్ డాలర్ (4.57 లక్షల కోట్ల రూపాయల) స్థాయి నుంచి రాబోయే అయిదు సంవత్సరాల లో 100 బిలియన్ యుఎస్ డాలర్ (7.63 లక్షల కోట్ల రూపాయల) కు పెంపొందించే సత్తా ఉంది.

పరిశ్రమల లో కీలకమైనటువంటి సాంకేతిక పరి జ్ఞ?నాన్ని ప్రవేశపెట్టడం ద్వారాను, సాంకేతికత బదలాయింపు ద్వారాను మరియు పెట్టబడుల ద్వారాను రెండు దేశాల లో పరిశ్రమల ను పటిష్టపరచడం తో పాటు గా పరిశ్రమల ను అభివృద్ధిపరచాలన్నది ఈ ఎమ్ఒయు ముఖ్యోద్దేశ్యం గా ఉంది.

పరస్పర హితం ముడిపడ్డ అన్ని రంగాల లో, మరీ ముఖ్యం గా నవీకరణ యోగ్య శక్తి, ఆర్టిఫిశల్ ఇంటెలిజెన్స్, ఆరోగ్యం మరియు లైఫ్ సైన్స్, ఇంకా ఇండస్ట్రీ ఇనేబ్లింగ్ టెక్నాలజీస్ రంగాలలో పరిశోధన, నూతన ఆవిష్కరణ లు అధికం కావడానికి బాట ఏర్పడుతుంది. ఇది ఆయా రంగాల లో వృద్ధి కి, దేశీయ ఉత్పత్తి పెరుగుదల కు, ఎగుమతులు అధికం కావడానికి మరియు దిగుమతులు తగ్గడానికి దారితీయగలదు.

ఈ ఎమ్ఒయు పై సంతకాలు జరిగితే భారతదేశాన్ని ఒక స్వయంసమృద్ధి కలిగిన దేశం గా రూపొందించాలని గౌరవనీయులైన భారతదేశ ప్రధాన మంత్రి ఇచ్చిన పిలుపు నకు అనుగుణం గా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించడం లో తోడ్పాటు లభిస్తుంది.

# వియత్నాం రక్షణ శాఖ జనరల్ ఫాన్ వాన్ గియాంగ్ హనోయ్తో ద్వైపాక్షిక చర్చలు జరిపిన భారత రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్నాథ్ సింగ్

న్యూఢిల్లీ, జూన్ 9: వియత్నాం రక్షణ శాఖ జనరల్ ఫాన్ వాన్ గియాంగ్ హనోయ్తో భారత రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్నాథ్ సింగ్ 2022 జూన్ 8న ద్వైపాక్షిక చర్చలు జరిపారు. రక్షణ రంగానికి సంబంధించి రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత విస్తరించి, సమర్థవంతమైన మరియు ఆచరణాత్మక కార్యక్రమాలు, ప్రాంతీయ ప్రపంచ అంశాలపై రెండు దేశాల రక్షణ శాఖల మంత్రుల మధ్య చర్చలు జరిగాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య ఉన్న రక్షణ సంబంధాలను మరింత మెరుగు పరిచి పటిష్టం చేసేందుకు వీలు కల్పించే '2030 దిశగా భారతదేశం-వియత్నాం దేశాల దృక్పథంపై రక్షణ భాగస్వామ్య ఒప్పందం' పై కూడా సంతకాలు మంత్రులు చేశారు.

రవాణా రంగంలో పరస్పర సహకారానికి సంబంధించి రెండు దేశాల మధ్య కుదిరిన అవగాహన పై మంత్రుల సమక్షంలో సంతకాలు జరిగాయి. రెండు దేశాల రక్షణ దళాల సహకారం పెరుగుతున్న నేపథ్యంలో కుదిరిన ఈ ఒప్పందం వల్ల రవాణా అంశాలకు సంబంధించిన అంశాలను సులభతరం చేసేందుకు ఈ ఒప్పందం తోడ్పడుతుంది. ఇటువంటి ఒప్పందంపై వియత్నాం సంతకం చేయడం ఇదే తొలిసారి.

వియత్నాం దేశానికి భారతదేశం అందించేందుకు అంగీకరించిన వి500 మిలియన్ల రక్షణ రుణ సౌకర్యాన్ని సాధ్యమైనంత త్వరగా ను ముందస్తుగా ఖరారు చేయాలని కూడా ఇద్దరు మంత్రులు అంగీకరించారు. భారతదేశ సహకారంతో వియత్నాం రక్షణ సామర్థ్యం మరింత పదునవడమే కాకుండా 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' లక్ష్య సాధనకు దోహదపడుతుంది. వియత్నాం సాయుధ దళాల సామర్థ్యాన్ని పెంపొందించడానికి పనిచేస్తున్న ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్స్ ట్రైనింగ్ స్కూల్లో లాంగ్వేజ్, ఐటి ల్యాబ్ను ఏర్పాటు చేయడానికి రెండు సిమ్యులేటర్లను మరియు ద్రవ్య గ్రాంట్ను భారతదేశం బహుమతిగా ఇస్తుందని రక్షణ శాఖ మంత్రి ప్రకటించారు.

హనోయిలోని దివంగత అధ్యక్షుడు హో చి మిన్కు ఆయన సమాధి వద్ద నివాళులు అర్పించి భారత రక్షణ మంత్రి మంత్రి తన అధికారిక పర్యటనను ప్రారంభించారు. ట్రాన్ క్వోక్ పగోడా బౌద్ధ దేవాలయాన్ని శ్రీ రాజనాథ్ సింగ్ సందర్శించారు. రెండు దేశాల మధ్య పురాతన నాగరికత, రెండు దేశాల ప్రజల మధ్య ఉన్న సంబంధాలు గుర్తు చేసే విధంగా శ్రీ రాజనాథ్ సింగ్ పర్యటన జరిగింది.

భారతదేశం, వియత్నాం 2016 నుంచి సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. రక్షణ సహకారం రెండు దేశాల మధ్య ఉన్న భాగస్వామ్యంలో కీలక అంశంగా ఉంది. భాగస్వామ్యానికి కీలక స్తంభం. భారతదేశం అనుసరిస్తున్న తూర్పు విధానం మరియు ఇండో-పసిఫిక్ విజన్లో వియత్నాం ఒక ముఖ్యమైన భాగస్వామిగా ఉంది. రెండు దేశాలు 2,000 సంవత్సరాలకు పైగా విస్తరించిన నాగరికత మరియు సాంస్కృతిక సంబంధాల గొప్ప చరిత్రను కలిగి ఉన్నాయి. భారతదేశం మరియు వియత్నాం సమకాలీన కాలంలో విస్తృతమైన ఆసక్తి మరియు ఉమ్మడి సహకారంతో అత్యంత విశ్వసనీయమైన సంబంధాలను కొనసాగిస్తున్నాయి. రక్షణ రంగ విధాన నిర్ణయాలపై తరచు చర్చలు జరుపుతున్న రెండు దేశాలు సైనిక దళాల మార్పిడి, అత్యున్నత స్థాయి సందర్శనలు, సామర్థ్య పెంపుదల మరియు శిక్షణ కార్యక్రమాలు, ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షణలో సహకారం, నౌకల సందర్శన, సంయుక్త విన్యాసాలతో రెండు దేశాల మధ్య రక్షణ పరమైన ద్వైపాక్షిక రక్షణ సంబంధాలు ఎంతో కాలం నుండి కొనసాగుతున్నాయి.

# ఈనెల 14న రాప్తాడులో సీఎం జగన్ పర్యటన.. ఏర్పాట్లను పరిశీలించిన నేతలు



అమరావతి, జూన్ 9:ఈనెల 14న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లిలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఈరోజు ఉదయం పరిశీలించారు. రైతులకు క్రాఫ్ ఇన్సూరెన్స్ విడుదలకు సంబంధించి ముఖ్యమంత్రి చెన్నేకొత్తపల్లి సభలో బటన్ నొక్కి ప్రారంభించనున్నారు.

సభా వేదిక, హెలిప్యాడ్ కోసం తలశిల రఘురాం, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్థలాలను పరిశీలించారు.

ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సౌకర్యవంతంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అనంతరం సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో కలెక్టర్ బసంత్ కుమార్, ఎస్పీ రాహుల్దేవ్ సింగ్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో తలశిల రఘురాం గారు, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై చర్చించారు..

# రామవరంలో క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన మత్రి ఎర్రబెల్లి

జనగామ, జూన్ 9:5వ విడత పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని కొడకండ్ల మండలం రామవరం గ్రామంలో నిర్వహించిన పల్లె ప్రగతి కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు.

గ్రామంలో వాడవాడలా పర్యటించి పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. గ్రామ సభలో అంశాల వారీగా గ్రామ పరిస్థితులను సమీక్షించారు. గ్రామంలో ట్రాక్టర్ ఎన్ని గంటలకు వస్తున్నది? సమయానికి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతున్నదా? డంపింగ్ యార్డు వినియోగిస్తున్నారా? చెత్త ను ఎరువుగా తయారు చేస్తున్నారా? ట్రాక్టర్, చెత్త ద్వారా ఎంత ఆదాయం వస్తున్నది? వంటి వివరాలను మంత్రి ఎర్రెబల్లి అడిగి తెలుసుకున్నారు.



కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, అడిషనల్ కలెక్టర్లు హమీద్, భాస్కర్ రావు సర్పంచ్ మందుల శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్లోకి బీజేపీ, కాంగ్రెస్ లీడర్స్.. ఆహ్వానించిన హరీశ్రావు



సిద్దిపేట, జూన్ 9: అధికార టీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. సిద్దిపేట పట్టణానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్లో ఆర్థిక మంత్రి హరీశ్రావు సమక్షంలో వారంతా టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఆ నాయకులకు గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

టీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీ దారిపల్లి శ్రీనివాస్, పట్టణ బీజేపీ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎండీ ఇబ్రహీం, పట్టణ కాంగ్రెస్ నాయకులు కృష్ణపురం బాబుతో పాటు ఇరు పార్టీలకు చెందిన 100 మంది కార్యకర్తలు ఉన్నారు. గత 8 ఏండ్ల నుంచి టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితమై, టీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీ కార్యకర్తలను టీఆర్ఎస్ కాపాడుకుంటుందని మంత్రి హరీశ్రావు స్పష్టం చేశారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించిన ఎన్హెచ్53లో 105 గంటల 33 నిమిషాల్లో ఒకే లేన్లో 75 కిలోమీటర్ల బిటుమినస్ కాంక్రీట్ను వేయడం

న్యూఢిల్లీ, జూన్ 9:ఎన్హెచ్53పై ఒకే వరుసలోలో 105 గంటల 33 నిమిషాల్లో 75 కిలోమీటర్ల బిటుమినస్ కాంక్రీట్ను వేయడంలో ఎన్హెచ్ఏఐ సరికొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించిందని కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ఈరోజు ప్రకటించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రకటించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఆధ్వర్యంలో ఎన్హెచ్ఏఐ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ద్వారా ప్రపంచ రికార్డును సృష్టించిందని శ్రీ గడ్కరీ ఒక వీడియో సందేశంలో తెలిపారు. అమరావతి నుంచి అకోలా జిల్లాల మధ్య ఎన్హెచ్ 53లో 105 గంటల 33 నిమిషాల్లో 75 కిలోమీటర్ల మేర బిటుమినస్ కాంక్రీట్ వేయడంతో రికార్డు సృష్టించామన్నారు. 75 కిలోమీటర్ల సింగిల్ లేన్ బిటుమినస్ కాంక్రీట్ రహదారి మొత్తం పొడవు 37.5 కిమీ రెండు-లేన్ చదును చేయబడిన రహదారికి సమానం. 3 జూన్ 2022న ఉదయం 7:27 గంటలకు ఈ పని ప్రారంభమై 7 జూన్ 2022 సాయంత్రం 5 గంటలకు పూర్తయిందని వివరించారు.

ఇందుకోసం 2,070 మెట్రిక్ టన్నుల బిటుమెన్తో కూడిన 36,634 మెట్రిక్ టన్నుల బిటుమినస్ మిశ్రమాన్ని వినియోగించినట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టును 720 మంది కార్మికులు ఇండిపెండెంట్ కన్సల్టెంట్ల బృందంతో కలిసి పగలు రాత్రి శ్రమించి ఈ పనిని పూర్తి చేశారని ఆయన చెప్పారు.

ఫిబ్రవరి 2019లో ఖతార్లోని దోహాలో 25.275 కి.మీ.లు నిర్మించడం ద్వారా నిరంతరంగా బిటుమినస్ను ఏర్పాటు చేసిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అని శ్రీ గడ్కరీ తెలిపారు. ఈ పని పూర్తి చేయడానికి 10 రోజులు పట్టింది.

అమరావతి నుండి అకోలా సెక్షన్ ఎన్హెచ్ 53లో భాగమని..ఇది కోల్కతా, రాయ్పూర్, నాగ్పూర్ మరియు సూరత్ వంటి ప్రధాన నగరాలను కలిపే ముఖ్యమైన తూర్పు-తూర్పు కారిడార్ అని మంత్రి చెప్పారు. ఈ మార్గం పూర్తయిన తర్వాత ఈ మార్గంలో ట్రాఫిక్ మరియు సరకు రవాణాను సులభతరం చేయడంలో ఈ స్ట్రెచ్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.

ఈ ప్రపంచ రికార్డును విజయవంతంగా పూర్తి చేయడంలో సహాయపడిన ఎన్హెచ్ఏఐ మరియు రాజ్పాత్ ఇన్ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్లోని ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లు, కార్మికులందరికీ ఈ సందర్భంగా శ్రీ గడ్కరీ అభినందనలు తెలిపారు.

# వర్షాలు వచ్చినా ముంపు ప్రాంతాలు లేకుండా ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే అరూరి



వరంగల్, జూన్ 9:వరంగల్ మహా నగరంలో వర్షాలు వచ్చినా, వరదలు వచ్చినా ఎలాంటి ముంపు ప్రాంతాలు లేకుండా ఉండేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గారు తెలిపారు. గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ గోపాల్ పూర్ చెరువు వరద కాలువ నిర్మాణ పనులను నగర మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ ప్రావీణ్యతో కలిసి ఎమ్మెల్యే అరూరి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ వరంగల్ నగరంపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. గోపాల్ పూర్ చెరువు వరద కాలువను 58కోట్లతో నిర్మిస్తున్నామని, వచ్చే వర్షాకాలంలోగ పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు ముంపు లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తాగు నీటి కోసం ౹ా నిర్మాణానికి స్థల పరిశీలన చేశామని అలాగే మరో 10.50 కోట్ల అదనపు నిధులతో ౹ు నిర్మాణాన్ని సైతం చేపట్టానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ అధ్యక్షుడు మనింద్రనాథ్, ఇరిగేషన్ శాఖ ఎస్సీ, బల్దియా అధికారులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ అవార్డు రావడం పట్ల కరాటే మాస్టర్ మన్నాన్ కు సన్మానించి పద్మశాలి సంఘం అధ్యక్షుడు అవధూత రజినీకాంత్



రాజన్న సిరిసిల్ల, జూన్ 9: (నేటినిజం ప్రతినిధి):వేములవాడ ఓకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ ఫౌండర్, సీనియర్ జర్నలిస్టు ఎంఏ మన్నాన్ కు అంతర్జాతీయ గుర్తింపు పొందిన గ్లోబల్ వరల్డ్ రికార్డ్ సంస్థ బ్రూస్ లీ ఆల్ మార్షల్ ఆర్ట్స్-2022 ఇంటర్నేషనల్ అవార్డు రావడం పట్ల పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు,బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి అవధూత రజినీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ మన్నాన్ ను గురువారం రజినీకాంత్ శాలువా కప్పి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన్నాన్ 35 ఏళ్ళ పాటు వేలాదిమంది ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో బ్లాక్ బెల్ట్స్, బంగారు పతకాలు సాధించేలా ఎనలేని కృషి చేశారని కొనియాడారు.

మన్నాన్ శిక్షణలో తాను కూడా కరాటేలో మేలుకవలు నేర్చుకున్నామని,బ్లాక్ బెల్టు సాధించినట్టు గుర్తుచేసుకున్నారు. ఇలాంటి పురస్కారాలు మరెన్నో మన్నాన్ కు వరించాలని వారు కోరుకున్నారు. అనంతరం

పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు , సీనియర్ బ్లాక్ బెల్ట్ గ్రహీత మన్నాన్ కృతజ్ఞతలు తెలిపారు.





# నెలవులు

8

"ఈ నవలలో ఎన్నో పాత్రలు. కొన్ని సజీవ పాత్రలు. మరికొన్ని మాజీ ప్రధాని పీ.వీ. రాసిన 'లోపలి మనిషి' నవలలోలాగ సజీవ పాత్రలను కలగా పులగం చేసిన చిత్రణ. కొన్ని ఊహాత్మక పాత్రలు. కొన్ని ఆదర్శ పాత్రలు. వీటిక్కూడా మూలరూపాలు... లేకపోలేదు" అని రచయిత బి.యస్. రాములు అన్నారు. ఆలోచింపజేసి, చైతన్య పరచే ఈ 'చూపు' నవలను ప్రతిరోజు నేటినిజం పాఠకులకోసం...

– సంపాదకులు.



జయ పెళ్లి చేయాలని ఇల్లు చిన్నగా ఉందని దూరంగా కొత్త ఇంట్లోకి మార్చాడు కాంట్రాక్టర్ భాస్కర్. ఇంటి దగ్గర ఉన్నప్పుడు కలుసుకున్న అవకాశాలు అన్నీ కోల్పోయిన జీవితం నీళ్లలోంచి ఒడ్డున పడ్డ చేపలా గిలగిలా కొట్టుకున్నారు మనోజ్, జయ. అది జయ తమ్ముడు సుధీర్ ఢిల్లీ టూర్ తర్వాత పెట్టిన చిచ్చు అని వారికి తెలియదు.

కాంట్రాక్టర్ భాస్కర్ అకస్మాత్తుగా చేస్తున్న పెళ్లి ప్రయత్నాలను చూసి నివ్వెర పోయింది సుజాత. "జయ పెళ్లికి అంత తొందరేం వచ్చింది?" అనుమానంగా అడిగింది జయ తల్లి సుజాత.

"ఎప్పుడైనా పెళ్లి చేసి పంపించాల్సిందే గదా! ఇప్పట్నుంచి చూస్తే ఎప్పటికో దొరుకుతది సంబంధం." అన్నాడు కాంట్రాక్టర్ భాస్కర్.

ఇల్లు మారిన నుంచి జయ ఎలాగో ఉంటోంది. అన్నం సరిగా తినడం లేదు. మనోజ్ మళ్లీ మళ్లీ ఫోన్‌లు చేస్తున్నాడు. జయ ఇంట్లో లేదని ఎలా చెప్పడం? తానే మనోజ్ ఫోన్ చేసినప్పుడల్లా నీకేనే ఫోన్ అంటూ పిలవాల్సి వస్తోంది. వాళ్లు ఏదేదో మాట్లాడుకుంటున్నారు.

పెళ్లి సంబంధాలు మొదలు పెట్టిన్నుంచి జయ పరధ్యాన్నంగా ఉంటోంది. మొహంలో ఏదో కోల్పోయినట్టు... బయటకు వెళ్లడానికి రెడీ కమ్మంటే నిర్లక్ష్యంగా అలాగే ఉంటోంది. సుజాత తల్లి మనస్సు తల్లడిల్లుతోంది.

మనోజ్, జయల ప్రేమ గురించి అడగాలో వద్దో ఆలోచించుకొని చివరకు అడగడమే మంచిదని నిర్ణయించుకుంది తల్లి సుజాత.

"మనోజ్ మనకు చిన్నప్పటి నుంచి తెలిసిన పిల్లగాడే కదా! జయ మనోజ్‌ను ఇష్టపడుతున్నది. ఎవరో తెలియని వారికి జయను ఇవ్వడం దేనికి? తర్వాత బాధపడడం దేనికి? అది ఇష్టపడుతున్న మనోజ్‌కు ఇస్తే మంచిది కదా! ఇల్లు మారిన్నుంచి అది సరిగ్గ తింట లేదు. సరిగ్గ ఉంటలేదు"

సుజాత ఇలా డైరెక్ట్‌గా అడుగుతుందని ఊహించలేకపోయాడు భాస్కర్.

"సుజాతా! ఈ ప్రేమలు ఎల్లకాలం నిలిచేవి కావు. ఏదో దగ్గరున్నరు కాబట్టి, చిన్నప్పటి నుంచి తెలుసు కాబట్టి స్నేహం చేసుకుంటూ ప్రేమ అనుకోవచ్చు. ఆ వయస్సు అలాంటిది. ఇలాంటి ప్రేమలు ఎంతకాలం నిలుస్తయి? మనం చూస్తున్నం గదా! ప్రేమ పెళ్లిల్లు ఇష్టపడి చేసుకొని కూడా ఎందుకు విడిపోతున్నారంటవు? తాత్కాలికమైన ఉద్వేగాలతో ప్రేమించుకుంటరు... వాళ్లు అంతదాకా డిపెండెంట్‌గా, మానసిక ఏకాంతంలో జీవించడం వల్ల, వయస్సు తెచ్చిన ఆరాటం వల్ల ప్రేమ అనుకుంటరు. ఒంటరితనాన్ని పోగొట్టుకోవడానికి సంబంధించిన సమస్య ఇది. ఈ ఆకర్షణ, ఇష్టాలు

పెళ్లికి ఎదిగిన ఆడపిల్లలను తల్లిదండ్రులు బుజ్జగించి హెచ్చరించి పెళ్లి చూపుల్లాగా చక్కగా ముస్తాబు చేసి వెంటేసుకొని వచ్చినట్టున్నారు. పెళ్లి చూపుల సమ్మేళనంలా ఆ వయస్సు వాళ్లంతా ప్రత్యేకంగా కనబడుతున్నారు.

జీవితమంతా నిలవవు. ఈ మానసిక ప్రేమలన్నీ తాత్కాలికాలే! భార్యాభర్తల సంబంధాలే చివరికి మిగిలేది. భార్యాభర్తలుగా ప్రేమ పెళ్లిళ్లు నిలవాలంటే ఒకరి అలవాట్లను, పుట్టిపెరిగి అలవాటైన కల్చర్‌ను పరస్పరం గౌరవించుకోవాలి. అన్నిటికన్నా ముఖ్యంగా ఆర్థిక సుస్థిరత, సోషల్ స్టేటస్, పరస్పర అవగాహన, ఎంతో అవసరం.

పెద్దింటికి పిల్లనివ్వాలె. చిన్నింటి నుంచి పిల్లను చేసుకోవాలె అనే సామెత తెలుసు కదా. జయను మనకన్నా ఉన్నతంగా ఎదిగిన ఇంటికి ఇవ్వాలె. ఒక స్థాయి జీవితానికి అలవాటు పడిన మన జయ మన స్థాయికి సంబంధించిన ఆర్థిక సుస్థిరత లేకపోతే జీవితమంతా మనవైపు ఆశగా చూస్తుంది. కాని ఆత్మాభిమానంతో అడగలేక తనలో తానే కుమిలిపోతుంది. తప్పు చేశానని నిర్లిప్తతలోకి పడిపోయే ప్రమాదం ఉంది. అదంతా కలిసి మనోజ్ మీద రకరకాల రూపాల్లో కోపాన్ని, అసహనాన్ని, అసంతృప్తిని వెళ్లగక్కి జీవితాన్ని మరింత దుర్భరం చేసుకుంటూ దూరమవుతరు.

ఇప్పుడున్న పరస్పర ఆకర్షణ క్షణికమైనది. ఈ రోజుల్లో కనపడుతున్న ఆర్థికపరమైన ప్రెషర్‌ను ఉరకలేసే వయస్సును, వృత్తిపరంగా వచ్చే ప్రెషర్‌ను చిన్నగా అంచనా వేయొద్దు. అది సైకలాజికల్‌గా ఆలుమగల సంబంధాలను టెన్షన్‌కు గురి చేస్తయి. ఎంతమందిని చూడ్దం లేదు? ఆర్థికంగా స్థిమితంగా ఉన్న కుటుంబాలు సోషల్ స్టేటస్ కోసం కనీసం పిల్లలు ఎదిగే వరకైనా అన్నీ మరచి సుఖంగా ఉండే అవకాశం ఉంది. తల్లిదండ్రులుగా మనం ఈ ఇన్ఫాచ్యుయేషన్స్ నుండి, వాళ్ల భ్రమల నుండి విముక్తి చెందించి వాస్తవిక జీవితాన్ని చూడగలిగే దశకు తీసుకుపోవాలె. అంతేగాని వాళ్లు ప్రేమలు అని ఇష్టపడుతున్నారని మనం కూడా సరే అనుకుంటే డాక్టర్ కూడా పేషెంటులాగా నొప్పితో బాధ పడ్డట్టుగా ఉంటది. జయ మేలు కోరే ఇల్లు మార్చాను. మనోజ్ మాత్రం మనకు కొడుకు లాంటివాడు కాదా? మనోజ్ మేలు కూడా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్న." అంటూ రకరకాలుగా తనకు తెలిసిన జీవితాన్ని వివరిస్తూ పోయాడు కాంట్రాక్టర్ భాస్కర్.

సుజాతకు బాధగా ఉంది. కానీ ఆ వాదనకు జవాబివ్వడం తనతో కాని పని. పిల్లలు అమాయకులు. చిన్నప్పటి నుంచి ఇంట్లో పెరిగిన పిల్లలు. ఆవేదనతో కొంగుతో కళ్లు ఒత్తుకుని వంటింట్లోకి నడిచింది సుజాత.

ఆ ప్రయత్నం విఫలం కావడంతో అన్నయ్య విజయేందర్‌తో హైదరాబాద్‌లో ఉండి చదువుకుంటా అంటూ మారాం చేసింది జయ. మనోజ్‌ను అలానైనా హైదరాబాద్‌లో కలుసుకోవచ్చని అనుకుంది జయ. తన ప్రైవసీ పోతుందని, తన రహస్యాలు ఎక్కడ బయటపడతాయోనని విజయేందర్ వద్దనడంతో జయకు ఏం చేయాలో తోచలేదు.

×××

ఆ రోజు జయ పెళ్లి.

తండ్రి భాస్కర్ ఏ క్లాస్ కాంట్రాక్టర్‌గా, ఇండస్ట్రియలిస్టుగా తన స్థాయిని చూపించుకోవడానికి అన్నట్టు ఎంతో అట్టహాసం...

ఎందరో కాంట్రాక్టర్లు... భూస్వాములు... ఇండస్ట్రియలిస్టులు... మండలాధ్యక్షులు... ఎమ్మెల్యేలు... మంత్రులు... ఉన్నతాధికారులు... ఎందరో బంధువులు... ఎక్కడికెక్కడి నుంచో స్నేహితులు... వందల కార్లు, బైక్‌లు...

రకరకాల డ్రెస్సులు, నగలు, పలకరింపులు... ఎక్కడికక్కడ ముచ్చట్లు. పట్టు చీరలు, చుడీదార్‌లు, లంగావోణీలు, కుర్తీలు, జీన్స్, టీ షర్ట్స్, గాగ్రా చోళి లంగా బ్లౌజ్, ఫ్రాక్‌లు... రింగురింగుల జుట్లు, కర్ల్స్, విరబూసిన శిరోజాలు, పోనీ టేల్స్, తలకొప్పు, ఫ్రెంచ్ ప్లాట్, రెండు జడలు, శిరోజాలను సగానికి మడిచి క్లిప్ పెట్టి వదిలేసిన ఆడపిల్లలు... జవరాండ్రు...

పెళ్లికి ఎదిగిన ఆడపిల్లలను తల్లిదండ్రులు బుజ్జగించి హెచ్చరించి పెళ్లి చూపుల్లాగా చక్కగా ముస్తాబు చేసి వెంటేసుకొని వచ్చినట్టున్నారు. పెళ్లి చూపుల సమ్మేళనంలా ఆ వయస్సు వాళ్లంతా ప్రత్యేకంగా కనబడుతున్నారు.

మెత్తని సోఫా కుర్చీల్లో విఐపిలు ఒకవైపు...

బంధువులు ముందు వరసల్లో... పెళ్లి మండపంలో రెండు వైపులా రక్త సంబంధీకులు...

ముందు కుర్చీల్లో కూర్చున్న మహిళలు... పిల్లల హడావిడితో వారిని సముదాయిస్తూ వారి వెంట నడుస్తున్న యువతరం తల్లులు... వి కట్, యు కట్ జాకెట్లు...నెక్లెస్‌లు, చంద్రహారాలు, లక్ష్మీహారాలు, పచ్చల హారాలు, నృత్యాల హారాలు, పెళ్లయిన వాళ్ల మెడల్లో పుస్తెలతో నల్లపూసల దండలు, బంగారు కంకణాలు, మాటీలు, శేర్లు, బంగారు వడ్డానాలు, బంగారు గాజులు, వంకీలు, పాపిట బిళ్లలు, బ్రెస్‌లెట్లు, కాళ్ల పట్టీలు, మట్టెలు, కొందరి కాళ్లకు బంగారు పట్ట గొలుసులు... కొందరు కిలో... కిలో.. బంగారం నగలు దిగేసుకున్నట్టు... చెవులకు బుట్టాలు, హ్యాగింగ్స్, కమ్మలు, రింగులు, పోగులు, లోలాకులు... రకరకాల ఫ్యాషన్‌లు, అన్ని రకాల వయస్సుల మహిళలు, బాలికలు ఒక్కచోట కొలువుదీరినట్టు...

మరోవైపు సూట్లు, కోట్లు, బూట్లు, టీషర్టులు, జీన్ ప్యాంట్లు, ఖాదీ ధోవతులు, ఖాదీ షర్టుల గంజి ఇస్త్రీ గరగరలు...

ఎంట్రన్స్‌లో రోజ్ వాటర్ చిలకరింపులు... గులాబీ పూలతో స్వాగతాలు... చక్కగా ముస్తాబైన ఈవెంట్ మేనేజ్‌మెంట్ తాలూకు ఆడపిల్లల పరుగులు...

పెళ్లి మంత్రాలు నడుస్తూనే ఉన్నాయి. బాజాభజంత్రీలు, సన్నాయి వాయిద్యాలు.. వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్ల హడావిడి...

సుజాత ఐదారు రకాల నగలతో మెడను అలకరించుకుంది. బంగారు వడ్డాణంతో పట్టుచీరతో పెళ్లికూతురు జయతో పోటీ పడుతున్నట్టుగా ఉంది. భాస్కర్ పట్టు వస్త్రాలతో భుజం మీద కండువా వేసుకొని అందర్ని పలకరిస్తూ కౌగలింతలు, అలాయ్ భలాయ్‌లు... కూర్చోమని కోరడాలు.. విజయేందర్, సుధీర్‌లు తమ ఫ్రెండ్స్‌తో హడావిడిగా తిరుగుతూ తమ ఈడు ఆడపిల్లల వైపు ఓర చూపులు చూస్తూ... ఆడపిల్లలు వారివైపు చూడగానే తల తిప్పుకొని ముందుకు సాగుతూ... అంతా కోలాహలం...

పెళ్లి సంబంధాలు మొదలు పెట్టిన్నుంచి జయ పరధ్యాన్నంగా ఉంటోంది. మొహంలో ఏదో కోల్పోయినట్టు... బయటకు వెళ్లడానికి రెడీ కమ్మంటే నిర్లక్ష్యంగా అలాగే ఉంటోంది. సుజాత తల్లి మనస్సు తల్లడిల్లుతోంది. మనోజ్, జయల ప్రేమ గురించి అడగాలో వద్దో ఆలోచించుకొని చివరకు అడగడమే మంచిదని నిర్ణయించుకుంది తల్లి సుజాత.

ఎక్కడ చూసినా విరబూసిన ఆనందమే...

ఈవెంట్ సర్వెంట్స్ కప్పుల్లో టమాటా సూప్ (గంజి), గ్లాసుల్లో ఫ్రూట్ జ్యూస్, ప్లేట్లలో చికెన్ మంచూరియా, వెజ్ మంచూరియా సర్వ్ చేస్తూనే ఉన్నారు. పిల్లలు ఉత్సాహంగా తీసుకుంటూనే ఉన్నారు. కొందరు మొహ మాటంగా నిరాకరిస్తున్నారు.

మరోవైపు భోజన శాలలో రకరకాల వంటలు... బఫే పద్ధతిలో వరుసలు కట్టి ఎవరికి కావాల్సింది వారు... ఎక్కడ ఉంటే అక్కడికి వెతుక్కుంటూ వెళుతున్నారు... 35 రకాల ఐటెమ్స్‌తో అంతా గజిబిజిగా గందరగోళంగా ఉంది. అన్నీ తినాలని అనిపిస్తున్నాయి. ఏది ముందు తినాలో... తేల్చుకోలేకపోతున్నారు. ఏది ఎక్కడ ఉందో కనుక్కోలేకపోతున్నారు..

చికెన్ బిర్యానీ, మటన్ బిర్యానీ, బగారా, వైట్ రైస్, పూరీలు, చపాతీలు, రుమాల్ రోటీలు, చికెన్ ఫ్రై, మటన్ ఫ్రై, ఫిష్ ఫ్రై, ఎగ్ ఫ్రై, మష్రూం (పుట్టగొడుగుల) ఫ్రై, దాల్చా, రైతా, పెరుగు...

మరోవైపు వెజిటేరియన్స్ కోసం ఆలూ టమాటా ఫ్రై బెండకాయ ఫ్రై, దొండకాయ ఫ్రై, బీరకాయ–పచ్చి బఠాని, సాంబారు, రసం, పాలక్ పన్నీరు, ఆలూ బిర్యానీ, జీరా రైస్, పులిహోర, వైట్ రైస్, ఐదారు రకాల పచ్చళ్లు... పాపడాలు... పెరుగు, వగైరా...

మరోవైపు పన్నెండు రకాల ఫ్రూట్స్ కట్ చేసి ప్లేట్లలో ఇస్తున్నారు. ఆ పక్కనే ఫ్రూట్ సలాడ్, దాని పక్కనే ఐస్‌క్రీమ్‌లు, మూడు రకాల స్వీట్లు, కీరా స్వీట్లు... అన్ని చోట్ల పేపర్ నేప్‌కిన్స్... చివరగా స్వీట్ పాన్‌లు, సోంప్ వగైరాలు.. ఎక్కడికక్కడ పరస్పరం పలకరింపులు... ఎక్కడికక్కడ హడావిడి...

దశాబ్దాల స్నేహం కారణంగా ప్రిన్సిపాల్ రామచంద్రయ్య, మాధవి, మానస, ఎంఈఓ సత్తెయ్య, అనురాధ, రమ్య కుటుంబాలు జయ పెళ్లికి సొంత కూతురి పెళ్లిలా సంతోషపడ్డారు. మూడు రోజులుగా అదే పనిలో వుండిపోయారు.

హడావిడిగా సంబంధం కుదర్చడం, పెళ్లి చేయడం, జయ హైదరా బాద్‌లో కాపురం... జయ భర్త రత్నాకర్‌కు హైదరాబాద్‌లో ఎన్నో ప్లాట్లతో పాటు మూడు అపార్టుమెంట్లు వున్నాయి. హిమాయత్‌నగర్‌లోని ప్లాటులో కాపురం... విజయేందర్ ఉంటున్న వీధికి ఐదు వీధుల అవతల.

పిల్లలయ్యాక వాళ్లే సర్దుకుంటారు అని పెద్దల భావన. జ్ఞాపకాలు క్రమంగా శిధిలమవుతాయని అంచనా. ఇలా ప్రతి తరంలో ప్రేమలు పెళ్లిళ్ల దాకా

పిల్లలయ్యాక వాళ్లే సర్దుకుంటారు అని పెద్దల భావన. జ్ఞాపకాలు క్రమంగా శిధిలమవుతాయని అంచనా. ఇలా ప్రతి తరంలో ప్రేమలు పెళ్లిళ్ల దాకా రాకుండా పోతూనే ఉన్నాయి.

రాకుండా పోతూనే ఉన్నాయి.

జయ, నీహారిక, విజయేందర్, మనోజ్ రమ్య ఎవరూ తాము కోరుకున్న జీవితాన్ని పొందలేకపోయారు. తమ జీవితాలు ఇలా ఎందుకు మార్చబడ్డాయో. ఎవరి మనస్సుల్లో వారికి ఆవేదన...





# పట్టణ ప్రగతి ద్వారా శరవేగంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే జీఎంఆర్




మెదక్, జూన్ 9 (నేటినిజం ప్రతినిధి):పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా గ్రామాలు, పట్టణాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలో లో చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కాలనీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీవాసులకు పట్టణ ప్రగతి ఆవశ్యకతపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన ప్రారంభమైన పట్టణ ప్రగతి 18వ తేదీ వరకు 15 రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా హరితహారం కార్యక్రమం ద్వారా ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం తో పాటు, గతంలో నాటిన మొక్కల సంరక్షణ కు తీసుకుంటున్న చర్యలపై చర్చిస్తున్నామని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వెయ్యకుండా చర్యలు తీసుకోవడంతోపాటు తడి పొడి చెత్త నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నేరుగా ప్రజలతో చర్చించి పనులన్ రూపకల్పనకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బల్దియా డిప్యూటీ కమిషనర్ బాలయ్య, వివిధ శాఖల అధికారులు, కాలనీవాసులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జపాన్‌కి చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, వాయు కాలుష్యం నాణ్యత, వాతావరణ మార్పుపై అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 9:నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, జపాన్, ఆర్యభట్ట రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అబ్జర్వేషనల్ సైన్సెస్ (అరీస్), ఇండియా మధ్య సహకార మార్గదర్శకాలు రూపొందించేందుకు అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేయడం గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం సమాలోచనలు జరిపింది. గాలి నాణ్యత, వాతావరణ మార్పులపై ఉమ్మడి పరిశోధన (ఇకపై "ఉమ్మడి పరిశోధన''గా సూచిస్తారు) నిర్వహించడం, అమలు చేయడం దీని ముఖ్య ఉద్దేశం. అలాగే, నైనిటాల్ అరీస్ పరిశోధనా రంగాలలో గతంలో ఏ ఇతర విదేశీ సంస్థలతోనూ అటువంటి అవగాహన ఒప్పందాలు సంతకం చేయలేదు.

ఇరు పక్షాలు నిర్వహించే వివిధ కార్యకలాపాలపై కూడా చర్చించారు. శాస్త్రీయ పరికరాలను ఉమ్మడిగా వినియోగించుకోవడం, పరిశీలించే పద్ధతులపై శాస్త్రీయ, సాంకేతిక సమాచారం పరస్పర మార్పిడి, శాస్త్రీయ నివేదికలు రూపొందించేటపుడు సంయుక్త విశ్లేషణ ఈ ఒప్పందం ప్రకారం చేస్తారు. అలాగే ఉమ్మడి విద్యా, పరిశోధక కార్యకలాపాలు, పరిశోధనలకు ఇరు వైపుల నుండి విజిటింగ్ స్కాలర్లు, పీహెచ్డీ విద్యార్థులు పరస్పరం వెళ్లే అవకాశం, సంయుక్తంగా కార్యశాలలు, సెమినార్లు నిర్వహణ వంటి విషయాల్లో రెండు సంస్థలు కలిసి పనిచేస్తాయి.

అరీస్ గురించి...

ఆర్యభట్ట రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అబ్జర్వేషనల్ సైన్సెస్ (అరీస్) అనేది భారత ప్రభుత్వంలోని సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం క్రింద స్థాపించిన స్వయంప్రతిపత్త పరిశోధనా సంస్థ. అరీస్ అనేది ఖగోళ శాస్త్రం, ఆస్ట్రోఫిజిక్స్, అట్మాస్ఫియరిక్ సైన్సెస్‌లో పరిశోధన కోసం అత్యుత్తమ కేంద్రం. ఇది భూమిపై వాయు కాలుష్యం మరియు వాతావరణ మార్పులు, సూర్యుడు, నక్షత్రాలు, గెలాక్సీల నిర్మాణం, పరిణామంపై పరిశోధనలను నిర్వహిస్తుంది. ఇన్స్టిట్యూట్ పరిశోధన సమూహంలో పరిశోధనా శాస్త్రవేత్తలు, పీహెచ్డీ విద్యార్థులు, పోస్ట్‌డాక్స్, విజిటింగ్ స్కాలర్‌లు ఉంటారు. పరిశోధకులు అధునాతన, శాస్త్రీయ పరికరాల రూపకల్పన, అభివృద్ధిలో కూడా నిమగ్నమై ఉన్నారు. దీనికి ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది బృందం మద్దతు ఇస్తుంది – మనోరా పీక్, దేవస్తాల్ అనే రెండు క్యాంపస్‌లలో కార్యకలాపాలు నిర్వహిస్తారు.

నీస్ గురించి:

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ (నీస్) జపాన్‌లోని ఇది ఇంటర్ డిసిప్లినరీ, సమగ్ర పద్ధతిలో విస్తృతమైన పర్యావరణ పరిశోధనలను చేపట్టే ఏకైక పరిశోధనా సంస్థ. పర్యావరణ పరిరక్షణపై శాస్త్రీయ పరిశోధనలను రూపొందించడానికి నీస్ పనిచేస్తుంది.

# హెచ్ఐవి, క్షయ వ్యాధి (టిబి), కోవిడ్-19, వ్యాధులకు చికిత్సను అందించడానికి ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 9:హెచ్ఐవి, క్షయ వ్యాధి (టిబి), కోవిడ్–19, ఇంకా ఇతరత్రా తటాలున బయటపడుతున్న సాంక్రామిక వ్యాధులు మరియు ఉపేక్ష కు గురైన వ్యాధుల కు చికిత్స ను అందించడాని కి మరియు వాటి వ్యాప్తి ని నివారించడాని కి ఇప్పటికే అందుబాటులో ఉన్నటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగు పరచడం తో పాటు గా సరికొత్త బయోమెడికల్ టూల్స్ ను అభివృద్ధి పరచే దిశ లో తోడ్పాటు ను అందించడాని కి భారత గణతంత్ర ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగాని (డిబిటి) కి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసర్చ్ (ఐసిఎమ్ఆర్) కు మరియు యుఎస్ఎ కు చెందిన ఇంటర్ నేశనల్ ఎయిడ్స్ వేక్సీన్ ఇనిశియేటివ్ (ఐఎవిఐ) కి మధ్య సంతకాలు జరిగిన ఒక అవగాహన పూర్వక ఒప్పంద పత్రాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

ఈ ఎమ్ఒయు పరస్పరం హితం ముడిపడినటువంటి రంగాల లో అంతర్జాతీయ విజ్ఞాన శాస్త్రపరమైన సహకారానికి మరియు సాంకేతిక పరమైన సహకారాని కి సంబంధించిన ఫ్రేమ్ వర్క్ పరిధి లో భారతదేశాని కి, యుఎస్ఎ కు మధ్య గల సంబంధాల ను మరింత గా బలపరచనుంది.

# నావెల్ మాగ్నెటిక్ అండ్ టోపోలాజికల్ క్వాంటమ్ మెటీరియల్స్‌లో కుదిరిన ఎంఒయుకు ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 9:ఎస్.ఎన్. బోస్ నేషనల్ సెంటర్ ఫర్ బేసిక్ సైన్సెస్ (ఎస్.ఎన్.బి.ఎన్.సి.బి.ఎస్ ), కోల్‌కతా, ఇండియా మరియు లీబ్నిజ్–ఇన్ స్టిట్యూట్ ఫర్ ఫెస్ట్ కోర్పెర్– ఉండ్ వెర్క్ స్టాఫ్ ఫోర్షంగ్ డ్రెస్డెన్ ఇ.వి. మధ్య అవగాహన ఒప్పందం (ఓూజ)పై ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. (ఎఈచి డ్రెస్డెన్ వ.ఎ.), డ్రేస్డెన్, జర్మనీ "నావెల్ అయస్కాంత మరియు టోపోలాజికల్ క్వాంటం మెటీరియల్స్" రంగంలో శాస్త్రీయ సహకారం కోసం ఈ ఒప్పందం ఉద్దేశించబడింది.

క్వాంటమ్ మెటీరియల్స్ పై పరిశోధన భవిష్యత్తు క్వాంటం టెక్నాలజీ అభివృద్ధిలో వాటి సంభావ్యత కారణంగా ప్రపంచవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది. ఈ జాయింట్ వెంచర్ యొక్క లక్ష్యం ఇండో–జర్మన్ సహకారాన్ని పెంపొందించడం, అవకాశాలను అందించడం మరియు అయస్కాంత మరియు టోపోలాజికల్ క్వాంటం మెటీరియల్‌ల ప్రాంతంలో జ్ఞానం యొక్క పురోగతిని సులభతరం చేయడం. ప్రత్యేకించి సహకారం, ప్రయోగాత్మక మరియు గణన వనరులను పంచుకోవడం, సాంకేతిక మరియు వృత్తిపరమైన మద్దతును ఇచ్చిపుచ్చుకోవడం, మరియు సహకార పరిశోధనను నిర్వహించడానికి అధ్యాపకులు, పరిశోధకుల మార్పిడి వంటివి ఈ సహకారంలో చేర్చబడతాయి. ఇది పరస్పరం, ఉత్తమ ప్రయత్నం, పరస్పర ప్రయోజనం మరియు తరచుగా జరిగే పరస్పర చర్యల ఆధారంగా అవసరమైన జ్ఞాన స్థావరాన్ని సృష్టిస్తుందని భావిస్తున్నారు.

ఎస్.ఎన్.బి.ఎన్.సి.బి.ఎస్ గురించి:

ఎస్. ఎన్. బోస్ నేషనల్ సెంటర్ ఫర్ బేసిక్ సైన్సెస్ ( ఎస్.ఎన్.బి.ఎన్.సి.బి.ఎస్) అనేది భారత ప్రభుత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్రింద స్థాపించబడిన స్వయంప్రతిపత్త పరిశోధనా సంస్థ, ఇది 1986లో రిజిస్టర్డ్ సొసైటీగా స్థాపించబడింది. ప్రొఫెసర్ ఎస్. ఎన్. బోస్ జీవితం మరియు అతను చేసిన వాటిని గౌరవించడం కోసం ఈ కేంద్రం ఏర్పాటు చేయబడింది. సైద్ధాంతిక భౌతిక శాస్త్రంలో చాలా పరిజ్ఞానం ఉన్న వ్యక్తి మరియు క్వాంటం మెకానిక్స్ మరియు క్వాంటం స్టాటిస్టిక్స్ అభివృద్ధిలో కొన్ని ప్రాథమిక భావనలను అందించారు. సంవత్సరాలుగా, ఈ కేంద్రం ప్రాథమిక శాస్త్రాల రంగంలో పరిశోధన మరియు అభివృద్ధి కోసం ఒక ప్రముఖ సంస్థగా ఉద్భవించింది ,ముఖ్యంగా భౌతిక శాస్త్రం మరియు అనుబంధ విభాగాలు , ప్రయోగాలు ,సిద్ధాంతం మరియు కంప్యూటింగ్ శక్తిని ఉపయోగించడంలో గణనీయమైన కృషి చేసింది. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగానికి ముఖ్యమైనదిగా భావించే ఈ రంగంలో అధునాతన మానవశక్తికి శిక్షణ మరియు ఏకీకరణకు ఈ కేంద్రం కేంద్రంగా మారింది. ఈ కేంద్రం ఖష్త్రఆ కోసం రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది మరియు గణనీయమైన సంఖ్యలో సందర్శకులు మరియు అనుసంధాన కార్యక్రమాలను కలిగి ఉంది.

